

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## ప్రజాపాలనలో విద్యుత్ శాఖ రంగారెడ్డి సీజీఎం పర్యటన



ప్రజాపాలనను సందర్శించిన సీజీఎం ఆనంద్

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్య క్రమంలో భాగంగా గురువారం విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ సీజీఎం ఆనంద్, ఎస్ఈ రాజేంద్రనగర్ ఎల్.గోపయ్య కొత్తూర్ మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్‌లో పర్యటించారు. విద్యుత్ వినియోగదారులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... విద్యుత్ వినియోగదా రులకు స్థానిక అధికారులు ఎల్లవేళలా అందు బాటులో ఉండా లన్నారు. అంతేకాకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉం డేలా స్టాఫ్ అందరూ అక్ర మంగా పనిచేయాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో స్థానిక విద్యుత్ అధికారులు ఉన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్



మున్నూరులో సోమరంలో దరఖాస్తులను స్వీరిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎంపిటీసీ రవి

**ధారూర్, జనవరి 4 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతిఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నూరు సోమారంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజా పాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు ,దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు ప్రజాపాలన పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ భువనేశ్వర్, మండల పంచాయతీ అధికారి షఫీ ఎంపిటిసి రవి, నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ప్రసాద్‌కుమార్

## ఒట్టేసి హామీ ఇచ్చాను ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తా

### నియోజకవర్గాన్ని అభివృద్ధికి రూ.300 కోట్లు

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**మర్పల్లి జనవరి 4 ప్రభాతవార్త :** ప్రజలకు ఒటేసి హామీ ఇచ్చాను ప్రతిఇంటికి లబ్ది చేకూరుస్తాం ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటి పథకాలు అర్హులైనప్రతి కుటుంబానికి అందుతా యని, రేషన్ కార్డు లేకున్న లబ్ది చేకూరుతుందని అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం నాడు మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సభాపతి పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించెందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం లోని రోడ్ల పనులకు 300 కోట్లు మంజూరి జరిగాయని, రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వానికి 150 కోట్ల రూపాయల మంజూరికైప్రతి పాదనలు పంపడం జరిందన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెకులను అందజేశారు. సర్పంచ్‌మహబూబాబీ,ఆర్డీవో విజయకుమారి,మండల ప్రత్యేక అధికారి అనిత, తాసిల్దార్, ఫణేష్‌నాయక్,ఎంపిడివో,రాజమల్లయ్య,వివిద శాకల అధికారులు, సిబ్బంది, జడ్పిటీసి మదుకర్,ఎంపీపీ లలిత, వైస్‌ఎంపీసీ మోహ న్‌రెడ్డి, ఎంపిటీసి సంగీత, పిఏసిఎస్ చైర్మెన్ ప్రవీణ్,నాయకులు కృష్ణరెడ్డి, రవీందర్ కోండల్‌రెడ్డి, పస్సి,శంకరయ్యగౌడ్,నర్సింలు, రామేశ్వర్, సుభాస్‌యాదవ్, కలీమేదిన్,సంజీవరెడ్డి సురేష్,రాములుయాదవ్,శేకర్, దివాకర్ పాల్గోన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, జనవరి 4, ప్రభాతవార్త :** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో 27వ వార్డుకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎ లాంటి అపోహాలు నమ్మవద్దని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను బాధ్యతగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్లు రత్నమాల, నీరజ, విజయదేవి, మధుబాల, ప్రవీణ్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, బాల్‌రెడ్డి, అబ్దుల్ రావూఫ్, పి.బస్వరాజ్, అబ్దుల్ ఖవి, కోర్వార్ నగేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యం ప్రజల వద్దకే పరిపాలన

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దేముల్, ఇందూరులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉండే నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషిచేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 రోజులలో తప్పక నెరవేరుస్తామని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. సుస్థిర పాలన అందించడమే కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారాసింగ్,వైస్ యంపిపి మధులత, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, సర్పంచ్ ద్యావరి విజయమ్మ, యంపిటిసి పి.అంబరయ్య,ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మండల కో ఆప్షన్ సభ్యులు నసీర్, మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి నాయకులు ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్ గుప్తా, రుద్రారం మహిపాల్‌రెడ్డి,సాయిని శ్రీనివాస్‌రెడ్డి,డివై నర్సిములు,కోహీర్ రవిశంకర్, గోపాలక్రిష్ణ, డివై అరవింద్, ఆనందచారీ,కిరణ్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ఎకో టూరిజం కింద అనంతగిరిగుట్ట

### కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త** 213 ఎకరాల్లో అనంతగిరి గుట్టను ఈకో టూరిజం క్రింద అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంభందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంభందిత అధికారులు,ఎల్ అండ్ టి ప్రతినిధులతో ఈకో టూరిజం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అనంతగిరి పర్యాటకక కేంద్రంగా అభివృద్ధి కొరకు 213 ఎకరాల విస్తీర్ణంలో పనులను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఇందులో కాటేజీలు,రోడ్లు,పార్కింగ్,కన్వెన్షన్ సెంటర్, ట్రాకింగ్ పాయింట్,అడ్వెంచర్ టూరిజం లాంటి ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు అనంతగిరి పద్మనాభ స్వామి దేవస్థానం,సర్పన్‌పల్లి ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కోటిపల్లి ప్రాజెక్టుతో సమానంగా సర్పన్‌పల్లి ప్రాజెక్టును కూడా టూరిజంలో భాగంగా అభివృద్ధి పరచాలన్నారు. హైద్రాబాద్ నుంచి అనంతగిరి 80 కిలోమీటర్ల దూరంలో



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

ఉన్నందున పర్యాటకులు ఎక్కవ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని,రోజుకు కనీసం 5000 మంది పర్యాటకులు సందర్శించవచ్చని,1000 మంది వరకు రాత్రిపూట బసచేసే అవకాశం ఉన్నందున దీనికి తగ్గట్లు గా పార్కింగ్ తో పాటు అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీరు,విద్యుత్ లాంటి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.సంభందిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో కలిసి చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, టూరిజం అధికారి హనుమంతరావు,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ చలమారెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి మాధవిలతో పాటు ఎల్‌అండ్‌టి ప్రాజెక్టు మేనేజర్ సెమలత వారి బృంధం సభ్యులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ ప్రతిపాదిత ప్రాంతంలో ఫార్మాసిటి ఏర్పాటు జరుగదు

### కాంగ్రెస్ జాతీయకిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు ముదిరెడ్డ కోదండరెడ్డి



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూహక్కు న్యాయవాది సునిల్

**యాచారం,జనవరి4,ప్రభాతవార్త..** ఈ ప్రాంత ప్రజలు ఫార్మాసిటి ఏర్పాటు పై అందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని మాజి ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యాక్షులు ముదిరెడ్డి కోదండ రెడ్డి తెలిపారు.యాచారం మండల కేంద్రంలోని కోదండ రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం ఫార్మాసిటి రద్దు ధరణి భూసమస్యల పైన నిర్వహంచారు.ఈ కార్యక్రమంలో సినియర్ మాజి ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు ఇసి శేఖర్‌గౌడ్,అదిబట్ల కౌన్సిలర్ మ ర్రి నిరంజన్‌రెడ్డి,వైస్ ఎంపిపి కోడవకంటి శ్రీనివాస్‌రెడ్డి హజరై ముఖ్తకంఠంతో ఫార్మాసిటి ఈ ప్రాంతంలో ఏర్పాటు జరుగదని ప్రజలు రైతులు భూనిర్వాసితులు అపోహాలకు పోవద్దని భరోసా కల్పించారు. ఫార్మాసిటి ఏర్పాటు వేరేటచోట జరుగుతుందని ఈ ప్రాంతంలో మాత్రం జరుగబోదని కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ ప్రాంతంలో ఏర్పాటు జరిగితే హైదరబాదుకు అతి సమిపంలో ఉన్నందున కాలుష్యంతో విపరితంగా నష్టం వాటిలుతుందని పెర్కోన్నారు.ఏర్పాటు జరిగిన ఎక్కడో అడవి ప్రాంతంలో జననివాసాలకు వంద కీలోమిటర్ల దూరం ఏర్పాటు చేయడం మంచిదని ప్రభుత్వం అధికారులు అలోచనలో ఉన్నారని తెలిపారు .రీయల్‌వ్యాపారులు అపోహాలకు పోవద్దని ఫార్మాసిటి భూసేకరణ ప్రాంతం లో భవిషత్‌లో నివాసాలకు అమోదయెగ్యంగా ఉండే మహానగరం ఏర్పాటు జరుగుతుందని భావితరాలకు మంచి భవిషత్ ఉంటుందని పెర్కోన్నారు .దేశంలోనే హైదరబాద్ సమతుల్యమైన వాతవరణం ఉంటుందని భద్రత అన్ని కాలలకు అనుకులమైందని అందుకు మహానగరంలో బాగంగా ఫార్మాసిటి టౌన్‌షిప్‌లుగా ఏర్పడుతాయని పెర్కోన్నారు.ధరణితో గత ప్రభుత్వం ఎంతో నష్టం కలిగించిందని ధరణిని తోలగించి భూమికి సంబందించిన పూర్తి అధికారాలు తహాసిల్దార్‌లకు అప్పగించి శాశ్వత భూసమస్యల పరిష్కారం కోసం కృషిచేయనున్నట్లు పెర్కోన్నారు.

భూమి న్యాయవాది సునిల్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అహావానితులుగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డికి భూమి వ్యవసాయం రైతాంగం పై మంచి అవ గాహన ఉందని అందుకు సామాన్యునికి న్యాయం జరిగేల ధరణిని మార్పుచేర్పులు జరుగుతాయని పాయి లేట్ పథకంగా యాచారం మండలంలోని 21 రేవేన్యు గ్రామాలలో ప్రాథమిక సమస్యలను తెలుసుకోని ప్రభుత్వం దృషిటికి తీసుక వెళ్ళి నేల రోజుల్లో పరిష్కా రినికి కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి జ్యోతి శ్రీనివాస్ నాయక్,కుర్మిద్ద సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి, నల్లవెల్లి ఎంపిటిసి లక్ష్మిపతిగౌడ్,మాజి సర్పంచ్ వెంకటోరెడ్డి, కాంగ్రెస్ పార్టి జిల్లా కార్యదర్శి ఉప్పల భాస్కర్, ఫార్మాసిటి వ్యతిరెక పోరాట కమీటి సభ్యులు శ్రీకాంత్, జక్కుల వెంకటేష్,జెఎసి నాయకులు ధార సత్యానారాయణ,ధార రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు అపూర్వ స్పందన

### టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

### మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

**శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి ధరఖాస్తులు సమర్పించిన తరువాత సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటానికే ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల అమలు కోసం ధరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించటం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం లబ్దిదారులను ఎంపిక చేసి వంద రోజుల్లో అందించటం జరుగుతుందన్నారు. ప్రజల వద్దకు పాలన అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలనకు మంచి స్పందన వస్తుందని, పేదలు ధరఖాస్తులను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు జామ్ రవి, యాంజాల అనురాదరవీందర్‌రెడ్డి, మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి,



మూడుచింతలపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, సర్పంచు జామ్ రవి, పలువురు నాయకులు,

శామీర్‌పేట మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ.బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఎంసిపల్లి ఉపసర్పంచు వెంకటరమణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండలాల కాంగ్రెస్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, బి.కిషోర్‌యాదవ్, డి.వెంకటేశ,బండి జగన్నాధం, ఎంపిటిసి డి.సాయిబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యనాథ్, జె.నర్సింలు, భూపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, నల్ల యాదగిరి, వేణుగోపాల్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# కోడినే వెక్కిరిస్తున్న గుడ్డు..!

### కొండెక్కిన కూర్చున్న కోడిగుడ్డు ధర సామాన్యుడికి అందని ద్రాక్షలా గుడ్లు

**నందిగామ, జనవరి 4, ప్రభాతవార్త :** కోడిని గుడ్డు వెక్కిరించినట్లుంది.. గుడ్ల ధరలు సామన్య నిరుపేదలు ఆహారంలో ఎక్కువగా ఉపయోగించే కోడిగుడ్ల ధర కొండెక్కి కూర్చుంది. వారం రోజుల క్రితం వరకు ఒకో గుడ్డు రూ.6 వరకు ఉండగా ప్రస్తుతం రూ.7పలుకుంతుంది. కొన్ని చోట్ల గ్రామాల్లో , తండాల్లో పల్లెల్లో కొంతమంది ఒకో గుడ్డును రూ.8వరకు అమ్ముతున్నట్లు వినికిడి. ఇంతనా ధర అని అడిగితే ఇష్ట ఉంటే కొను లేకుంటే లేదు అని మరీ జబర్దస్తీ చేస్తున్నట్లు భోజనప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రజలు ఆర్యోంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఈ క్రమంలో రోగనిర శక్తి పెంచుకునేందుకు ఎక్కువగా కోడిగుడ్లను వాడుతున్నట్లు ఇంకోపక్క వైద్యులు చెతుతున్నారు. శీతాకాలం చలి తీవ్రత పెరగడంతో వేడికోసం ఆహారంలో ఎక్కువగా కోడిగ్లను తీసుకుంటున్నారు. దీతో ఇక్కసారిగా కోడిగుడ్డుధర ఆమాంతం పెంచేశారు. దేశవ్యాప్తంగా తెలంగాణలో కోడిగుడ్ల ఉత్పత్తి ఎక్కవ అని మన దగ్గర ఉత్పత్తి ఎక్కువ అని మన దగ్గర ఉత్పత్తి అవుతున్న కోడిగుడ్లలో సుమారు 50 శాతం ఢిల్లీ,ముంబై పట్టణాలతోపాటు రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్



రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయని పౌల్ట్రీ యజమానులు దుకాణం దారులు పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారు. ఏదీ ఏమైనా కోడిగుడ్ల ధరలు పెరగడంతో సామాన్య నిరుపేదలకు గుడ్డు అందని దాక్షలా మారింది అనడంతో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.



ప్రజాపాలనలో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## అత్వెల్లి ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**వికారాబాద్,జనవరి 04, ప్రభాతవార్త:** ప్రజా పాలన గ్రామ సభలలో ఆరు గ్యారెంటీల కింద లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. గురువారం వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన బృందాలు నిర్వహిస్తున్న కౌంటర్లు, ఆయా పథకాల కింద వస్తున్న దరఖాస్తులను అయన పరిశీలించారు. అప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను, కౌంటర్లు అన్నింటిని తిరిగి పరిశీలించారు. రిజిస్టర్ల నిర్వహణపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన అన్ని దరఖాస్తులను తప్పులు లేకుండా రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన ఒకే ఒక దరఖాస్తుతో అన్ని గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. వికారాబాద్ నియో జకవర్గ ప్రత్యేక అధికారి సుభాషిణి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

## ఫౌరసరఫరాల సంస్థ గోదాముల్లో తనిఖీలు చేసిన జిల్లా అదనపు కలెక్టర్



జిల్లాలోని ఫౌరసరఫరాల సంస్థ గోదాముల్లో తనిఖీలు చేసిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న జిల్లా మేనేజర్, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త**

జిల్లా పరిధిలోని ఫౌరసరఫరాల సంస్థ గోదాములను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర, ఘట్‌కేసర్, కాప్రా ప్రాంతాల్లో ఉన్న గోదాములను ఆయన సందర్శించి స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులను ఆయన తనిఖీలు చేశారు. కీసరలోని ఎంఎంసి ఆధ్వర్యంలో నిర్వహించబడుత్ను గోదాములను, సివిల్‌సప్లయికి సంబంధించి ఘట్‌కేసర్, కాప్రా ప్రాంతాల్లోని గోదాంలో బియ్యం, ఇతర వస్తువులను, సామాగ్రిని ఆయన తనిఖీలు చేశారు. గోదాం ఇన్‌చార్జిలకు 100శాతం తూకం వేస్తూ నిర్ణీత సమయానికి సరుకులను చౌకదర దుఖాణాలకు సరఫరా చేయాల్సిందిగ, సమయానికి ఆగోదాంలలో ఉన్నటు వంటి చౌకధరల దుఖాణాల డీలర్లకు వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సరుకులు సకాలంలో అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, కీసర మండల తహసీల్దార్ యు.అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రం కీసరలో..

**కీసర,జనవరి4,ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కీసరలోని ఏఎమ్‌సిలో నిర్వహించబడుతున్న పౌరస రఫరాల సంస్థ గోదామును అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. గోదాంలోని బియ్యం, ఇతర సామిగ్రి నిల్వలను, దస్త్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా గోదాం ఇంఛార్జిలకు 100 శాతం తూకం వేస్తూ నిర్ణిత సమయానికి సరుకులను చౌక ధరల దుకాణాలకు సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం చౌక ధరల డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే విదంగా లబ్ధిదా రులకు సరుకులు నిర్ణిత సమయానికి అందేలా చూడాలని చౌక ధరల దుకాణాల డీలర్లను ఆదేశించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్,మండల తహశీల్దార్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు,కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్,జనవరి 4ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు,కాంగ్రేస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 8,9వ వార్డుల్లో ఏర్పాటు చేసిన వార్డు సభకు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, నందారం ప్రశాంత్‌లతో కలసి హజరై మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిట్లపల్లి, ఇందనూర్, నాగారం, కస్తూర్‌పల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,డిఆర్‌డిఓ పీడీ కృష్ణన్,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, తహశీల్దార్ విజయ్‌కుమార్,ఎంపీడిఓ పాండు, ఎంపీఓ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఏఈ హుస్సేన్,సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,బాల్‌రెడ్డి తదితరులు హజరై ఆరు గ్యారెంటీలకు సంభందించిన ధరఖాస్తులను స్వీకరించారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

# ఉద్యమకారులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**-డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క**



ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసిన తెలంగాణ నిరుద్యోగులు

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకుముందు తెలంగాణ ఉద్యమకారులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యకారుల సంఘం నేత సలీమ్ ఆధ్వర్యంలో మల్లు భట్టివిక్రమార్కను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మధు, నరేశ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిరుద్యోగులందరికి న్యాయం చేస్తామన్నారు.

## బీసీ, ఎంబీసీ, సంచారజాతుల సంక్షేమానికి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

**-ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ**

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎంబీసీ, సంచార జాతుల సంక్షేమానికి జనాభా ప్రాతిపదికన 2024-25 సంవత్సరానికిగాను ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ప్రతులను బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. బీసీ, ఎంబీసీలతో పాటు బీసీ కులాల పాలకవర్గాలను నియమించాలని, బీసీ, ఎంబిసి కార్పొరేషన్‌లో వ్యక్తిగ్గత రుణాలతో పాటు బీసీ కులాల ఫెడరేషన్‌లలో వివిధ కుల వృత్తిదారులు ఏర్పాటు చేసుకున్న సొసైటీల ద్వారానే నిధులు మంజూరు చేసే విధంగా సంబంధిత శాఖా అధికారులు పక్కాప్రణిళికతో బడ్జెట్ ప్రతిపాదనలు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఆ వర్గాల ప్రతినిధులు, రాష్ట్ర అధ్యక్షులు, సంబంధిత అధికారులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ, విదనయ, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మామీలను అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రూ.67లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**
గాంధీనగర్ డివిజన్‌లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలో రూ.67లక్షల వ్యయంతో మాధవరావు లేన్, వివి.గిరినగర్ నుంచి ఆర్‌సి.రెడ్డి వైపు వెళ్ళే వీధి, చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్-1, జగదాంబ హాస్పిటల్ పరిధిలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణపు పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఎలాంటి జాప్యం లేకుండా పనులు వేగవంతం చేయడంతో పాటు నాణ్యతాప్రమాణాలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ అబ్దుల్ సలామ్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి సీనియర్ నేతలు నర్సింగరావు, ఎం.ఉమేశ్, బండారి భరత్, లక్ష్మణ్‌యాదవ్, సాయికుమార్,సాయికృష్ణ,వివి.గిరి బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## 'స్వర్ణయుగ స్వరకర్తలకు స్వరాభిషేకం'

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** శోభా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'స్వర్ణయుగ స్వరకర్తలకు స్వరాభిషేకం' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావవేదికలో జనవరి 8న మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి, వ్యాఖ్యాత్రి శోభారాణి వివరించారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ విజ్ఞాన విశారద ఎస్వీ.రామారావు హాజరవుతారని, తెలుగు చలనచిత్ర రంగంలో పేరు ప్రఖ్యాతలను సంపాదించిన స్వకర్తలకు సంబంధించిన గాన కార్యక్రమాన్ని గాయనీ గాయకులు నిర్వహిస్తారన్నారు.

## 'పోస్ట్‌కార్డ్ కథల పోటీలు'

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** సాహితీకిరణం సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'పోస్ట్‌కార్డ్ కథల పోటీలను నిర్వహించబోతున్నట్లు సంపాదకులు పొత్తూరి సుబ్బారావు వివరించారు. పోటీలలో గెలుపొందిన వారిని గుదిబండి వెంకటరెడిన బముమతులను అందిస్తారని, ఇతర వివరాలకు 9849882783 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. కథ పోస్టుకార్డుపై మాత్రమే రాయాలని, కేవలం పోస్టు ద్వారా మాత్రమే పంపాలని, కథ సామాజిక స్పృహ కలిగిన ఏ అంశంమైనా పర్వాలేదని, ఒక రచయిత ఒక్క కథ మాత్రమే పంపాలని, ఎంపికైన 83 కథలతో ఒక పోస్టుకార్డు కథల సంపుటి ప్రచూరించడం జరుగుతుందని, 2024 ఫిబ్రవరి 29లోగా ఎడిటర్ సాహితీకిరణం, 11-13-154, అలకాపురి, రోడ్ నెంబర్ 3, హైదరాబాద్-02కు నేరుగా పంపవచ్చన్నారు. గెలుపొందిన విజేతలకు 2024 ఏప్రిల్ 2న త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కెపి వివేకానందను గురువారం డిఇ శ్రీనాథ్‌రెడ్డి, ఏడిఇ సత్యనారాయణ, ఏఇ జ్ఞానేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రకాష్ నగర్ పేదలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటాం

**-కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్**

**బేగంపేట జనవరి4,ప్రభాతవార్త**
బేగంపేట ప్రకాష్ నగర్ లో ఎన్నో ఏండ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న వారిని వారి ఇళ్లు ఖాళీ చేయాలంటూ బెదిరింపులకు గురిచేస్తున్న అరాచక శక్తులను ఏరిపడేస్తాం,అంటూ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఘాటుగా హెచ్చరించారు.బస్తీ వాసులను బెదిరింపులకు గురి చేసిన వారిని ఎట్టి పరిస్థితిల్లో వదిలి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.గత ప్రభుత్వ హయాంలో రౌడీల రాజ్యం నడిచిందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని,తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదలకు అన్ని రకాలుగా అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.గురువారం బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీని సందర్శించిన బండి రమేష్ స్థానికులతో మాట్లాడారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులు తమ ఇళ్లను కూల్చివేసారని,బాధితులు బండి రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు.ప్రజా వాణిలో బాధితులు దానం నాగేందర్ అనుచరుల దౌర్జన్యంపై ఫిర్యాదు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను బాధితులను కలిసేందుకు వచ్చానని రమేష్ తెలిపారు.పేదల ఇళ్లను కూల్చిన వారు ఎంతటి వారు అయినా సహించేంది లేదన్నారు.కబ్జా దారులు రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయినట్లుగా చూపించి రూ40 కోట్ల రూపాయల నష్ట పరిహారం తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఇందులో కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.ఈ విషయంపై ఓ కమిటీ వేసి విచారణ జరిపిస్తామని,కబ్జాదారులను జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

ప్రకాష్ నగర్ ఎక్స్‌టెన్షన్ వాసులు నీటిబిల్లులు,కరెంటు బిల్లులు చెల్లించారని,ఇలాంటి వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బండి రమేష్ వెంట స్థానిక కాంగ్రెస్ నేతలు రమేష్, హాసీ టోచర్,నర్సింగరావు, జాన్,దినేష్‌కుమార్, సతీష్‌రెడ్డి,విఠల్‌రెడ్డి,బస్తీ వాసులు పాల్గొన్నారు.

# స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్‌పూలే

**కొంపల్లి, జనవరి 04, ప్రభాతవార్త**
మనువాదానికి వ్యతిరేకంగా నిలిచి స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్‌పూలే అని, గొప్ప సంఘ సంస్కర్త అని కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం కొంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వసుంధర మాట్లాడుతూ నాడు జ్యోతిబాపులే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఆ విద్యను అందరికి అందించాలనే ఆశయంలో మనువాదానికి వ్యతిరేకంగా స్త్రీల విద్యను ప్రోత్సహిస్తున్న సందర్భంగా అక్కడి బ్రాహ్మణ మనువాదులు ఆమెపై అనేక రకాలుగా దాడి చేసినప్పటికీ భయపడకుండా ధైర్యంగా నిలబడి పోరాడి స్త్రీలకు విద్యను బోధించిన చరిత్ర అని కొనియాడారు. సావిత్రిబాయ్ పూలే నాడు చదువును చెప్పకపోతే, ఇప్పటికీ మహిళలు చదువుకు దూరమే అయ్యేవారని, వారి కృషి వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి పలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




## ఘనంగా విజయ గణపతి వార్షికోత్సవ వేడుకలు..



**సంజీవరెడ్డి నగర్, జనవరి 04, ప్రభాతవార్త**
సనత్‌నగర్ డివిజన్‌లోని సాలటరీ స్వామి అపార్ట్‌మెంట్‌లో నెలకొన్న విజయ గణపతి మూడవ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు గురువారం శాలటరీ స్వామి అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్త, అపార్ట్‌మెంట్ వాసులు అద్భుతంగా కన్నుల పండువగా హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ గణపతికి అపార్ట్‌మెంట్‌లోని దాతలు రాజశేఖర్ గుప్తా, కవిత సిల్వర్‌తో చెవులకు తొడుగుల, ప్రమోద్, భాను సిల్వర్ శఠగోపం, వాటకట్టు శ్రీకాంత్ గుప్తా, వనిత మకర తోరణం, కెశవరావు, పద్మ సిల్వర్ జంధ్యంను చేయించినట్లు శ్రాకాంత్‌గుప్తా తెలిపారు.

## శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో పూజలు



పూజలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :**
సీతారాంబాగ్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిరం కమిటి ప్రతినిధులు చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మందిరం పూజారి,దేవాలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిచెందిన హెబ్రోన్‌చర్చ్‌లో ముగిసిన ప్రత్యేక ప్రార్ధనలు

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**
ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిచెందిన గోల్కొండక్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్‌చర్చ్‌లో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలు ప్రశాంతంగా జరిగాయని సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి పేర్కొన్నారు. గురువారం హెబ్రోన్ చర్చ్‌లో ఆర్.వీరాచారి మాట్లాడుతూ దైవసేవకులు బ్రదం జోసెఫ్ కురియన్‌తో పాటు, పూణేకు చెందదిన ప్రముఖ దైవసేవకులు బ్రదర్ చౌహాన్‌లు ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ప్రార్ధనల్లో వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారని వివరించారు. ప్రశాంతవాతావరణంలో ప్రత్యేక ప్రార్ధనల్లో వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారని వివరించారు. ప్రశాంతంగా ప్రార్ధనలు జరిగేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## దారుషిఫాలో డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలు




కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,సంఘ సేవకులు టిప్పు సోనీ

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :**
అంధుల అక్షర శిల్పి డాక్టర్.లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలు పాతబస్తీ దారుషిఫా ప్రభుత్వం అంధుల పాఠశాలలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి. పలు పోటీలలో విజయం సాధించిన విజేతలకు చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,కోకరివాడికి చెందిన సంఘ సేవకులు టిప్పు సోనీలు బహు మతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ మాట్లాడుతూ అంధుల పాఠశాల అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణీ,బహదూర్‌పుర డిప్యూటీ డిఇఒ ఖాజా ముక్రం, దారుఫిఫా అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగ,సీనియర్ జర్నలిస్ట్ విజయానందరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందేలా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో 11వ వార్డు గార్డెన్ సొసైటీలో ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కందాడి జ్యోత్స్న శివారెడ్డి

## రాష్ట్రంలో ఓబిసి మోర్చాను పటిష్టం చేస్తా : నాగేశ్

**కంటోన్మెంట్,జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి పార్టీని, ఓబి సి మోర్చాను మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృ షి చేస్తానని ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పిట్ల నాగేశ్ ముదిరాజ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వెస్ట్ మారే డ్‌పల్లి ప్రంతానికి చెందిన పిట్ల నాగేశ్ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యు నిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ఉత్త ర్వులు జారీ చేశారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే లాస్య

**కంటోన్మెంట్,జనవరి 4 ప్రభాతవార్త:**
ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని, 2014లో ఎంచుకున్న లక్ష్యయాలు నెరవేరాలని భగవంతున్ని అకాంక్షించినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. వాసవి నగర్ కాలనీ ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట అరుణ్ జ్యోతి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు తేలుకుంట సతీష్ గుప్త,నివేదిత, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఉంటా : రాజు గౌడ్

**కంటోన్మెంట్,జనవరి 4 ప్రభాతవార్త:**
పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బిజెపి నేత నాగపూరి రాజు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట ఇందిరా లక్ష్మి నగర్‌కు చెందిన ఓ మహిళ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుంది. విషయం తెలు సుకున్న రాజు గౌడ్ నగదును అందజేయడంతో పాటు ఈ నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు ఆర్.నందు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

**నిజాంపేట్, జనవరి 04, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 26వ డివిజన్ మధురనగర్ కాలనీలోని అష్టలక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ. 1,00,000లను దేవాలయ కమిటీ సభ్యులు లింగ య్య, విష్ణు, రాంబాబులకు డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పోరేటర్ రాఘ వేంద్ర రావు, సీనియర్ నాయకులు ఆవుల జగన్‌యాదవ్, నాయ కులు కుమార్‌రెడ్డి, దశరథ, యువ నాయకులు ఆనంద్, అష్టలక్ష్మీ దేవాలయ పాల్గొన్నారు.

## కామాటిపుర పోలీస్ స్టేషన్‌లో కేటిఆర్‌పై ఫిర్యాదు

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :**
బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు కాంగ్రెస్ నాయకులపై మోసానికి మారు పేరుగా 420 నెంబరు తీరుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు ఉన్నాయంటూ చేసిన వ్యాఖలకు నిరసనగా గురువారం బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీని 420గా సంభోధించటం పట్ల కేటిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నానని తెలిపారు.కార్యక్రమంలో సయ్యద్ ముజాహిద్ హుస్సేనీ,సయ్యద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

## 6నుంచి 10వరకు ప్రసూతి,గైనకాలజీ జాతీయ సదస్సు

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:**
ప్రసూతి- గైనకాలజీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 6నుంచి 10వ తేదీవరకు మాదపూర్‌లోని హెచ్ఐసిసిలో 66వ ఆల్‌ఇండియా కాంగ్రెస్ ఆఫ్ ప్రసూతి -గైనకాలజీ 2024" సదస్సు ను నిర్వహించనున్నట్లు సొసైటీ హైదరాబాద్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్.శాంతకుమారి తెలిపారు. ఈమేరకు గురువారం పంజాగుట్టలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిఎం రేవంత్‌రెడ్డి, గౌరవ అథిధులుగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హాజరుకానున్నట్లు తెలిపారు. దేశవిదేశాల నుంచి గైనకాలజిస్టులు, దాదాపు 11వవేలమంది సభ్యులు ఈసమావేశానికి హాజరుకానున్న ట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రసూతి శాస్త్రం, గైనకాలజీ రంగంలో ఇటీవల పోకడలు, పురోగమనాలను తెలియజేయడం ఈకాంగ్రెస్ లక్ష్యమన్నారు. ప్రసూతి వైద్యం, అబ్జిన్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ, పర్యావరణం, పునరుత్పత్తి, లైంగిక పునరుత్పత్తి, హక్కులు, ఆరోగ్యం, పెల్విక్ మెడిసిన్ తదితర అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అరుణ, డాక్టర్ వింద్యా, డాక్టర్ జమునాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమూర్తి సావిత్రిభాయ్ పూలే

**- పెండేకంటి లా కళాశాల ప్రిన్సిపాల్ అరవింద**



సావిత్రిభాయ్ పూలే జయంతి కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**
సావిత్రీభాయ్‌పూలే 193వ జయంతి సందర్భంగా చిక్కడపల్లి పెండేకంటి లా కళాశాలలో న్యాయ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పి.అరవింద మాట్లాడుతూ సావిత్రిభాయ్ పూలే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప మహిళ అని అన్నారు. మహిళా చైతన్యమూర్తి సావిత్రిభాయ్ పూలే అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేషంగా కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు శ్యామ్‌ప్రసాద్, విష్ణు, శోభ, శ్రీవాణి, ఓయు విద్యార్థి నాయకులు, న్యాయ కళాశాల విద్యార్థులు సైదులు, విద్యార్థులు మాడుగుల నర్సింహా, అనీల్‌కుమార్, సాయి, శివ కృష్ణ, రామకృష్ణ, ప్రియదర్శిని, రవిళి, అంబిక తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ మృతి తీరని లోటు



దివంగత బిజెపి సీనియర్ నాయకులు షణ్ముఖ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**అఫ్జల్‌గంజ్,జనవరి 4ప్రభాతవార్త:**
దివంగత బిజెపి సీనియర్ నాయకులు షణ్ముఖ మరణం తీరని లోటని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.నగరంలో ఏర్పాటు జరిగిన సంస్మరణ సభ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో కలిసి భజరంగ్‌సేనా ప్రతినిధులు షణ్ముఖ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్ల ఆర్పించారు.ఈకార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి వివేకానందకు శుభాకాంక్షలు తెలియజేసిన జీడిమెట్ల డివిజన్ పాస్టర్లు



**పేట్ బషీరాబాద్, జనవరి 04, ప్రభాతవార్త**
పేట్ బసీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాస్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్‌కు చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కెపి వివేకానందను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ముచ్చటగా మూడోసారి హాట్రిక్ విజయం సాధించడంతో పాటు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎంసీ కో ఆప్షన్ సభ్యులు వాణి, 132 డివిజన్ పాస్టర్ సంఘం అధ్యక్షులు స్మిత్‌బాబు, పాస్టర్లు జాషువా, అబ్రహాం పాల్గొన్నారు.

## ఏసీపీ శ్రీధర్‌కు అభినందలను తెలిపిన చొల్లేటి



కార్ఖాన ఏసీపీ శ్రీధర్‌ను సన్మానిస్తున్న సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, భాస్కర్

**కంటోన్మెంట్,జనవరి 4 ప్రభాతవార్త:**
కార్ఖాన ఏసీపీగా శ్రీధర్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నిమ్స్‌లో వైద్యపరీక్షలు చేయించుకున్న త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి



నిమ్స్ వైద్యులతో మాట్లాడుతున్న జస్టిస్ అమర్నాథ్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:**
పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిని గురువారం త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.అమర్నాథ్‌గౌడ్ సందర్శించి ఆసుపత్రిలో సాధారణ వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్యులు సాయిసతీష్, జనరల్ మెడిసిన్ వైద్యులఉ నాగేశ్వర్‌రావు, శెట్టి, పల్మనాలజీ సీనియర్ వైద్యులు పరంజ్యోతిల పర్యవేక్షణలో వైద్యబృందం పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిమ్స్‌డైరెక్టర్ బీరప్పను కలిసి నిమ్స్‌లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు.



తెలంగాణ శాసన సభాపతి ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలువుతున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నేత దప్పు నవీన్ తదితరులు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**మర్పల్లి జనవరి 4 ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్లరుక్కమ్మ గురువారం మృతి చెందింది అలాగే నర్సపూర్ గ్రామానికి చెందిన బోయిని రాములు మరణించాడు అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రందాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి వారి అంత్యక్రియలకు ఒకరికి 5000వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు పంపగా, ఆయా గ్రామాల యాయకులు మృతుల కుటుంబ సభ్యులనుపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## కాచారం పాఠశాలలో తొలిమెట్టు అమలు భేష్

### జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



ప్రత్యేకంగా విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు

**ధారూర్, జనవరి 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచారం ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు భేషుగ్గా అమలు చేస్తున్నారని జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కొనియాడారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివాణితో ఫోన్‌లో వీడియో కాల్ మాట్లాడారు. విద్యార్థులకు సులబంగా పాఠాలు అర్థమయ్యేలా వారి నైపుణ్యం పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడాన్ని అభినందించారు. వీడియో కాల్ చేసి విద్యార్థులతో సునీతారెడ్డి మాట్లాడారు. టీఎల్ఎం పద్ధతిలో చెప్పే విద్యాబోధన తమకు పాఠాలు బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు సునీతారెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. మొదటి రెండు తరగతుల విద్యార్థులు కూడా ఇంగ్లీషు భాషలో మాడ్లాడడంపై సునీతారెడ్డి ముగ్దురాలయ్యారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయురాలు శివాణిని, ఉపాధ్యాయురాలు అనురాధను ప్రత్యేకంగా అభినందించారు.

## భూగర్భ వంతెనల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తాం: నేషనల్ హైవే అధికారి రజాక్



అవుశాపూర్ అండర్‌పాస్ వద్ద జాతీయ రహదారుల ఆర్‌వో రజాక్‌కు సమస్యలు వివరిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** వరంగల్ జాతీయ రహదారిపై నిర్మించదలిచిన భూగర్భ వంతెన నిర్మాణపనులను త్వరలో ప్రారంభిస్తామని జాతీయ రహదారుల రీజనల్ అధికారి రజాక్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, అన్నోజిగూడలోని ఎన్‌టీపీసీ చౌరాస్తాల్లో భూగర్భ వంతెన నిర్మాణ పనుల స్థలాలను గురువారం జాతీయ రహదారుల రీజనల్ అధికారితో పాటు పీడీ సుజాత, స్థానిక ఎంపీపీ, రాష్ట్ర బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు సందర్శించారు. భూగర్భ వంతెన నిర్మాణం చేపట్టాల్సిన స్థలాలతో పాటు అవుశాపూర్ వద్ద అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం కాకుండా వదలివేసిన వైనాన్ని అధికారులకు ఎంపీపీ వివరించారు. వర్షాలకు ధ్వంసమైన రోడ్డు విషయమై వివరించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల రీజనల్ అధికారి రజాక్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కొన్ని మార్పులు చేశామని తెలిపారు. భూగర్భ వంతెన నిర్మాణ పనులు సైతం అతి తొందరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, కౌన్సిలర్లు బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎం. పద్మారావు, జాతీయ రహదారుల డిప్యూటీ మేనేజర్ నవకాంత్, ప్రాజెక్టు మేనేజర్ తేజనిధి, టీఎల్. శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, శివనాయక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జన్య పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



అంకుశాపూర్ టీఎస్ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** అంకుశాపూర్‌లోని టీఎస్ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో జన్య పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎఆర్. లక్ష్మి తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని ప్రిన్సిటన్ కళాశాల భవనంలో నడపబడుతున్న జగద్గిర్‌గుట్ట ప్రభుత్వ సాంఘీక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు గురువారం రంగోలి పోటీలు నిర్వహించారు. జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో జన్య పౌండేషన్ వారు రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ అందజేసిన భోధనా, అభ్యాసన పరికరముల ద్వారా తరగతి గదిలో అభ్యాసనల ద్వారా నేర్చుకున్న సైన్స్, గణిత అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించినట్లు తెలిపారు. రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు. రామకృష్ణ, యాదయ్య, మిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలి

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** పిల్లలను రోగాల నుంచి కాపాడేందుకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలను వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డు బాలాజీనగర్‌లోని బస్తీదావాఖానాను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె వైద్యులు, ఆశావర్కర్లను అడిగి టీకాల పంపిణీని తెలుసుకున్నారు. ప్రతిచిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆమె సూచించారు. పిల్లలకు తల్లులు సకాలంలో బస్తీదావాఖానాకు వచ్చి వ్యాధినివారణ టీకాలను వేయించాలని సూచించారు.



న ంకేపల్లిగూడలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్



ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నా సర్పంచ్ స్ఫూర్తీ, కార్యదర్శి స్వప్న



మేకగూడ దరఖాస్తు చేసుకున్న రసీదులను చూపిస్తున్న సర్పంచ్ పాండురంగారెడ్డి



ఆమనగల్లులో ప్రజాపాలన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఫరీద్

# కొనసాగుతున్న ప్రజాపాలన

## దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### ఆర్భాటాలు తప్ప బిఆర్ఎస్ చేసింది ఏమీలేదు

**నందిగామ, జనవరి 4 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాలాలు చేసిందేతప్ప ఆస్తులు సృష్టిం చలేదని, ఏలాంటి అభివృద్ధి చేయలేదని మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం నందిగామ మండలం మేకగూడలో కొనసాగుతున్న ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం అభ్యయాస్థం పథకం ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేకగూడలో గురువారం నాటికి అర్హులైనవారందరి నుంచి ఇప్పటివరకు 660 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేష్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, జనవరి04, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఎండి ఫరీద్, యువజన కాంగ్రేస్ మండల సీనియర్ నాయకులు ఎంఎ రఫీ అన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే ప్రజల చెంతకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తుండడం గర్వకారణమని వారు కొనియాడారు. గురువారం ప్రజా పాలన శిబిరాలను సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి అభయహస్తం పథకం క్రింద దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు.

### అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు

#### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్

**చౌడపూర్ జనవరి 4 ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. ప్రజలకు సేవకులుగా కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీనాయకులు పనిచేస్తున్నామని అశోక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మక్త వెంకటాపూర్, ఈర్లవాగు తండా గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మార్వో ప్రభులు మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము, పంచాయతీ కార్యదర్శులు మహేష్‌రెడ్డి, శైలజ నాయ కులు వెంకట్ శంకర్ రాములు సర్పంచ్ అనిత గ్రామపంచా యతీ నీల్య వాల్యా, రాజు, చాకల్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రాములమ్మ, శేఖర్, బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బంట్వారంలో..

**బంట్వారం, జనవరి 04 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ స్ఫూర్తీ అన్నారు. గురువారం మండల పరిధిలోని తొరుమామిడి, సల్బత్తాపూర్ గ్రామాల్లో 'ప్రజా పాలన' గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందరికి అందించాలని ఈ గ్రామ సభలను నిర్వహిస్తుందని చెప్పారు. సర్పంచ్ వెంకటమ్మ స్థానిక తహసీల్దార్ ప్రవీన్‌కుమార్, సుపరిండెంట్ సుశీల్‌కుమార్ షిండే, ఇతర అధికారులతో పాటు డీసీసీ కార్యదర్శి రంగారెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్, వీరేశం, పంది వెంకటయ్య, ఇసాక్, ఆలంపల్లి శ్రీనివాస్, ఎల్లయ్య, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 04, (ప్రభాతవార్త):** అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపిడిఓ మహెష్‌బాబు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల, ధర్మ్యతాండ, రావిర్యాల, తూంపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు విజయ్‌కుమార్, ఏపిఓ ప్రవల్లిక, ఎపిఎం రామస్వామి, ఎంపిఓ విజయ్‌కుమా ర్‌పాల్, సర్పంచ్‌లు కమ్మరి భూపాలచారి, లక్ష్మీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** ఈనెల 6వ తేది వరకు ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవాలని సర్పంచ్ బండ స్వర్ణలతసతీష్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులున్నారు.

### కీసరలో..

**కీసర, జనవరి4, ప్రభాతవార్తః** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని రామక్రిష్ణనగర్ కాల నీలో, 15వ వార్డు ఈస్ట్ గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో, 20వ వార్డు గోపిక్రిష్ణనగర్ కాలనీ మేదర్ సం క్షేమ సంఘం నందు ప్రజా పాలన సభలను నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా పాలన ధరఖాస్తులు ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి ఒక్క వార్డులో అందుబాటులో ఉంటాయని అర్హులైన లబ్దిదారులు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, అన్నంరాజు సుమిత్ర, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలకు అర్హులు ధరఖాస్తు చేసుకోండి

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** వివిధ సంక్షేమ పథకాలకు ప్రజలు అభయహస్తం ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో గురువారం ఆమె వార్డు అధికారి సందీప్‌తో కలిసి అభయహస్తం ధరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5గ్యారెంటీలలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, చేయూత, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా పథకాలకు సంబంధించి అర్హులైన వారు ధరఖాస్తులను అందజేయాలన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులో గురువారం మొత్తం 710 ధరఖాస్తులు అందాయని కమీషనర్ సాబేర్‌ఆలీ తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ విమలరెడ్డి, మాజీ వార్డుసభ్యురాలు విమల, ఆర్‌పీ కన్యాకుమారీ, ఆశావర్కర్ మేఘమాల, వార్డు బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు జనగామ యాదగిరిరావు, నాయకులు బొడిగె అంజనేయులుగౌడ్, సల్ల శివ, సలీం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహెష్‌బాబు



ఆదర్శనగర్ కాలనీలో దరఖాస్తుల స్వీకరణను అడిగి తెలుసుకుంటున్న సీనియర్ నాయకులు రఫీ



ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో ధరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ రమాదేవి, ఇంచార్జ్ సందీప్

## రామ మందిర అక్షింతలు,గుడి కరపత్రాల వితరణనను విజయవంతం చేయాలి

**చేవెళ్ల, జనవరి 4 ప్రభాతవార్త :** అయోధ్య రామ మందిర అక్షింతల, గుడి కరపత్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ రామ జన్మభుమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అయోధ్య రామమందిర అక్షింతలు, గుడి కరపత్రాలను గడపగడపకు అందజేయనున్నారని తెలిపారు. నేడు ఉదయం 8 గంటల నుండి చేవెళ్ల గ్రామంలోని శ్రీరామ భక్త హనుమాన్ మందిరం వరకు మేళతాళాలతో, భాజా భజంత్రీలతో శ్రీరామ నామ సంకీర్తనలతో భవ్య స్వాగతం పలకాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. కావున ప్రతి ఒక్కరూ భవ్య శోభయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం తరువాత గ్రామంలోని ప్రతి ఇంటికి అక్షింతలు, గుడి చిత్రపటాల, కరపత్రాల వితరణ చేయడం జరుగుతుందన్నారు.

## ఆరు గ్యారంటీలు పక్కగా అమలు

### చేవెళ్ల నియోజకరవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీంభరత్



పామెన భీంభరత్‌ను సన్మానిస్తున్న రేగడిఘణాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

**చేవెళ్ల, జనవరి 4 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కగా ఆమలు చేస్తుందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని రేగడిఘణాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీంభరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంకు దూరమైందని, ప్రజా సమస్యలను పరిష్కారం చేసేందుకే ప్రజా పాలన కార్యక్రమం తీసుకువచ్చిందన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 6వ తేది వరకు గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమ సభలు జరుగుతాయన్నారు. తర్వాత కూడా మండల కార్యాలయాల్లో కూడా సమస్యలపై పిర్యాదులు స్వీకరిస్తారని వివరించారు. ప్రతి 4 నెలలకొకసారి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చివరి రోజు 6వ తేది ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీంభరత్ రానున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు ఈదుపల్లి రాములు తెలిపారు. జిల్లా, మండల పార్టీ కమిటీ, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పని అంజిరెడ్డి, రాములు, రాజేష్, హారీశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి, కృష్ణ, మాణయ్య, యాదయ్య, దయానంద్, జంగయ్య, రాములు, జంగయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్,ఎర్రవల్లి శ్రీనివాస్

**చేవెళ్ల, జనవరి 4 ప్రభాతవార్త :** విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్‌లు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారం కోసం ముందుండి పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ సంఘం అని తెలిపారు. కావున అందరూ ఎస్ఎఫ్ఐలో భాగస్వామ్యం కావాలని, అందరూ మెంబర్‌షిప్ తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ నాయకులు శివ, కుమార్, రవి, నారాయణ, రమ్య, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



కీసరలో అయోధ్య శ్రీ రామ అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న సర్పంచ్ నాయకపు మాధురి, గ్రామ పెద్దలు, భక్తులు

## కీసరలో ఘనంగా అయోధ్య శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

**కీసర, జనవరి4, ప్రభాతవార్తః** అయోధ్య రామయ్య అక్షింతల కలశాల శోభాయాత్ర మండల కేంద్రమైన కీసరకు గురువారం చేరుకున్నాయి. గ్రామానికి చేరుకున్న అక్షింతల కలశాలకు గ్రామ దేవత బంగారుమైసమ్మ ఆలయం వద్ద స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భక్తులు మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఊరేగింపుగా తెచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు కాశాయ జెండాలతో జై శ్రీ రాం నినాదాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం నుండి కీసరలో పవిత్ర శ్రీ రామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు శ్రీ రామ జన్మభూమ తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి. వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ఎంపిటిసి నారాయణశర్మ, మాజీ ఎంపిటిసి బెలిదె రమేష్ గుప్తా, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సామాజికసేవలో ఎఐపిఐఎఫ్ సేవలు ప్రశంసనీయం



ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం అందజేస్తున్న కౌన్సిలర్ మల్లేశ్, అబ్దుల్‌ఖయ్యూమ్

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** సమాజసేవలో ఎఐపిఐఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ అన్నారు. ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఆల్‌ఇండియా పేయెమ్-ఇ- ఇంసానియట్ ఫోరమ్ (ఎఐపిఐఎఫ్) ఈస్ట్ జోన్ అధ్యక్షులు మౌలానా సయ్యద్ కుతుబుద్దీన్ ఆదేశాల మేరకు రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. కౌన్సిలర్ మల్లేశ్, మైనారిటీ నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్‌ల చేతుల మీదుగా ఆసుపత్రికి చికిత్సకు వచ్చిన గర్భిణీస్త్రీలు, పిల్లలకు ఉప్మాను అందజేశారు. ఎఐపిఐఎఫ్ ద్వారా వేసవికాలంలో పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారని, ప్రభుత్వ ఆసుపత్రిలో వారంలో మూడు రోజుల పాటు ఉదయం రోగులకు ఉప్మా తయారు చేసి అల్పాహారంగా అందజేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఐపిఐఎఫ్ సభ్యులు అజీమ్, వాలీంటర్లు మౌలానాసయ్యద్‌నాజ్వీ, రఫీక్, ఫాసీ, జునేద్, రియాజ్, రెహమాన్, ఎండి.మసుం, ఎస్‌కె.రియాజ్, షైబాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**శంకర్‌పల్లి, జనవరి 04 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం అనంతప్పగూడకు చెందిన హరిజన్ లక్ష్మి (33) కనిపించకుండా పోయింది. గత ఏడాది డిసెంబర్ 6 నుంచి కనిపించకుండా పోయిందని అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం, సర్పంచ్

## బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని షాబాద్ మండల నోడల్ అధికారి, సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, కుర్వగూడ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ఆకృతి ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, కోఆప్టెడ్ మెంబర్ దాదె మహేష్‌లతో ఆధ్వర్యంలో పాఠశాలకు సరిగ్గా వెళ్లని విద్యార్థుల గురించి గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరక్షరాస్యత నిర్మూలన, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు తమవంతు పాలు పంచుకోవాలన్నారు. పిల్లలను బడిలో చేర్పిస్తేనే వారికి మంచి భవిష్యత్‌ను చూపిన వారమవుతమన్నారు. బడీడు పీల్లలందరిని బడిలో చేర్పించి, భావిపౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరిని పాఠశాలకు పంపె బాధ్యత తల్లిదండ్రులపైన ఉందన్నారు. విద్యార్థులు చదువుకోవడంతో ఆర్థికంగా ఎదుగుతారని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు యువకులు, గ్రామస్థులు నడుంబిగించాలన్నారు. దేశభవిష్యత్తు, సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంటుందని, సమాజంలో చదువు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని సూచించారు. గ్రామస్థులు నర్సింలు, వెంకటేష్ ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

**యాచారం జనవరి4, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు వారి తల్లి రాచర్ల ఈశ్వరమ్మ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు తమ ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని తెలిపారు. తద్వారా గ్రామానికి, మండలానికి వారి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు సంపాదించేలా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కానమోని జంగయ్య, కొండల్ ,వెంకటయ్య, హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు ,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న శశాంక

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ శశాంక్

**రంగారెడ్డిప్రతినిధి,జనవరి04,ప్రభావతవార్త:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా కె శశాంక గురువారం బాధ్యతలు స్వీకరించారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ లోని కలెక్టర్ కార్యాలయంలో విదుల్లో పాల్గొన్నారు.కలెక్టర్‌కు కలెక్టర్ చేరుకున్న సమయంలో అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.నేరుగా తన ఛాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్‌గా మేడ్చల్ కలెక్టర్ ఉన్న గౌతమ్ పోట్రు బాధ్యతలను అప్పగించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు భూపాల్‌రెడ్డి, ప్రతిమసింగ్, జిల్లా రెవెన్యూ అధికారిని సంగీత,వివిధ శాఖ అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, బొకేలు అందిచి స్వాగతం పలికారు.

## 334 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై న్యాయ విచారణ జరగాలి

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :**
గత పాలకులు చేసిన అన్యాయాలు అక్రమాలు వెతికి తీసి ప్రజలకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండలం సిద్దాపూర్‌లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములను పేదల నుండి లాక్కొని దాని వెనుక పెద్ద ఎత్తున్న గత ప్రభుత్వం చేసిన వ్యవహారాలపై అక్రమాలు జరిగాయని, రైతులకు న్యాయం జరిగేలా విచారణ జరగాలని షాద్‌నగర్ ఎమె ్మల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రికి పూల బొకే స్వీట్స్ ఇచ్చి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రితో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని సిద్దాపూర్ అసైన్డ్ భూముల వ్యవహారాల గురించి చర్చించారు. గ్రామంలోని 334 ఎకరాల ప్రభుత్వం భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని అప్పటి మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, అంతకుముందు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం నిరుపేదల అసైన్డ్ భూములు సేకరించబడ్డాయని ఆ తర్వాత ఐటీ హబ్ అంటూ మాట మార్చారని అసలు పేదల భూములను ఎందుకు లాక్కోవాల్సి వచ్చింది? ఎవరి కోసం ? సేకరించాల్సి వచ్చిందో...? దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం నెగ్గ తేల్చాల్సిన అవసరం ఉందని రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ అంశాలలో లోతుగా విచారణ జరిపితే అనేక కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ప్రభుత ్వం కార్యదర్శి నవీన్ మిటల్‌తో ఎమ్మెల్యే శంకర్ సమావేశం అయ్యారు.

## జమ్మికుంట పోలిటికల్ ఇష్యు రెండు వర్గాల మీద కేసు నమోదు



ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వర్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మాణంపై బుధవారం కొత్తూర్ మండలంలోని వైఎం తండా ఎంపీఎన్ రిసార్ట్ వద్ద రెండు వర్గాల మధ్య పెద్ద రగడ జరిగింది. ఈ విషయంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు జేపీ దర్గా ఇన్ముల్‌నర్వ గ్రామం వద్ద కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు శ్యాసుందర్‌రెడ్డి ఆసిఫ్ రోఫ్ ఫయాజ్ కొంతమంది అడ్డగించి తనను కొట్టారని రాజేశ్వర్‌రావు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఇదే విషయంలో ఇన్ముల్‌నర వ గ్రామం ఆసిఫ్ చికెన్ సెంటర్ వద్ద కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారు జమ్మికుంట చైర్మెన్ రాజేశ్వర్‌రావు ఆయనతో పాటు మరో ఇద్దరూ వ్యక్తులు వీరు ఆసిఫ్ చికెన్ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా మీరు ఎవరు ఎవరి కోసం వచ్చారని అడుగగా రాజేశ్వర్‌రావు తమను అడ్డగించి కొట్టినట్టుగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దానిపై పోలీసులు కేసు నమోదు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు.

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**రూ. 6 లక్షల మేర ఆస్తినష్టం**

**నిజాంపేట, జనవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం అయింది. గ్రామానికి చెందిన పందిరి రుక్మయ్య నివాసంలో అర్ధరాత్రి 2 గంటల సమయంలో విద్యుత్‌షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం అవుతుండగా ఇరుగు పొరుగువారు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడం తో ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌గౌడ్ పంచనామ నిర్వహించి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్నటువంటి సామాన్లు పూర్తిగా కాలిపోయాయని, సుమారు 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఇట్టి నివేదికను పై అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షాక్ సర్క్యూట్ జరగడంతో ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు.



పురపాలక సంఘ కార్యాలయంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## కుక్కలు, పందులు, కోతుల బెడద నివారణ చర్యలు

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో కుక్కలు, పందులు, కోతుల బెడద నిర్మూలనకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాబుతూ వీధికుక్కల బెడద నివారణకు 2022లో దాదాపు 500 లకు పైగా కుక్కలను పట్టించి కుటుంబ నియంత్రణ కుక్కలు కరిచినా రోగం రాకుండా వ్యాక్సిన్ వేయించడం జరిగిందన్నారు. కుక్కల బెడద నివారణకు రూ.5 లక్షలు కేటాయించి తీర్మాణం కూడా చేశామని బ్లూక్రాస్ సొసైటీతో సంప్రదిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం నిరా ్మణం కోసం 500 గజాల స్థలం కొండాపూర్‌లో కేటాయించగా పాలకవర్గం నుంచి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కుక్కల బెడద నిర్మూలనకు అందరూ కలిసి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆహార వ్యర్థాలు చెత్త వాహనంలోనే వేయాలని, బయట వేయడం వల్ల కుక్కల సంచారం పెరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో కమీషనర్ సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ అంజనేయులు, ఏఈ నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడు అక్షింతలు ప్రతి గడపకు చేరాలి



అక్షింతలను అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :** శ్రీశివ మారుతి దేవాలయంలో అయోధ్య రాములవారి అక్షింతలకు గురువారం కొత్తూర్ పురపాలికలో పట్టణ పెద్దలు దేవేందర్ యాదవ్, సుదర్శన్‌గౌడ్, నాగరాజుచారి, దేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... శ్రీరాముడి అండదండ ఆశీస్సులతో భారతదేశం ఎంతో గొప్ప చారిత్రాత్మక దేశంగా ప్రపంచంలో నిలిచిందన్నారు. నిత్యం సత్యం ధర్మాన్ని కాపాడిన గొప్ప పురుషుడని అన్నారు. ఆయన బాటలో నడుస్తూ ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు భక్తి ప్రవత్తులతో ఉండాలన్నారు. రామజన్మభూమి సాక్షిగా అయోధ్యలో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రామమందిరం ఎంతో గొప్పదన్నారు. అంతటి గొప్ప మహాపురుషుడి ఆలయం కట్టడానికి కనీసం 500సంవత్సరాలు పట్టిందన్నారు. శ్రీరాములవారి అక్షింతలను ప్రతి ఇంటికి చేరే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పెద్దలు తెలిపారు. సమాజానికి శ్రీరాముడి ఆదర్శంగా ఆయన పరిపాలించిన తీరు అందరికి ఆదర్శమని శ్రీరాముడి పాలనలో ధర్మం నాలుగో పాదంలో నడిచిందన్నారు. శ్రీరామ జన్మభూమి తీర ్థక్షేత్ర ట్రస్ట్ దేశవ్యాప్తంగా జన సంపర్క అభియాన్ కార్యక్రమం చేపట్టింది. ఆయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను ఇంటింటికి చేర్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని పట్టణ పెద్దలు వివరించారు. ఈకార్యక్రమంలో జనార్దన్‌చారి, వడ్ల విష ్ణు, బండి కృష ్ణ, రామకృష ్ణ, రవినాయక్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌చారి, శేఖర్‌గౌడ్, సురేందర్‌ముదిరాజ్, కె.సురేందర్, రాజుయాదవ్, చంటి, భీమయ్య, విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి**



మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ధరఖాస్తు ఫారంను అందజేస్తున్న జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి

**మేడ్చల్, జనవరి 4. ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని మేడ్చల్ జిడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, సోమారం గ్రామాలు, సైదోనిగడ్డ తండాలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. శ్రీరంగవరంలో జరిగిన ప్రజాపాలనలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రజలు నేరుగా వచ్చి ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయనందరెడ్డి, సుజాత కిషన్ నాయక్, ఎంపిటిసి ప్రకాష్, ఎంపిడిఓ పద్మావతి, తహసీల్దార్ శైలజ, ఏఓ అర్చన, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు అర్హులు ధరఖాస్తు చేసుకోండి



ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో ధరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ రమాదేవి, ఇంచార్జ్ సందీప్

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** వివిధ సంక్షేమ పథకాలకు ప్రజలు అభయహస్తం ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో గురువారం ఆమె వార్డు అధికారి సందీప్‌తో కలిసి అభయహస్తం ధరఖాస్తులను స్వీకరించారు.ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులో గురువారం మొత్తం 710 ధరఖాస్తులు అందాయని కమీషనర్ సాబేర్‌ఆలీ తెలిపారు. ఈకార్యక్రమం లో వైద్యఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ విమలరెడ్డి, మాజీ వార్డుసభ్యురాలు విమల, ఆర్‌పీ కన్యాకుమారీ, ఆశావర్కర్ మేఘమాల, వార్డు బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు జనగామ యాదగిరిరావు, నాయకులు బొడిగె అంజనేయులుగౌడ్, సల్ల శివ, సలీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి

**జగదేవ్‌పూర్, జనవరి 4(ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన రైతు తీగుళ్ల సుధాకర్‌కు చెందిన కాడెద్దు గురువారం మధ్యాహ్నం మేతకోసం వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. అప్పుచేసి ఎద్దులను కొనుగోలుచేయడం జరిగిందని, ఎద్దు మృతిచెందడం తో రూ.80వేల నష్టం జరిగిందని రైతు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు సుధాకర్ కోరారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రైతును పరామర్శించి ధైర్యం చెప్పారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ ప్రతాప్‌లింగం

## ఆసుపత్రిలో మహిళా పేషెంట్ మృతి

**- డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే చనిపోయిందని కుటుంబీకులు ఆందోళన**

**ఆసుపత్రి వద్దే మృతదేహంతో కుటుంబీకుల బైఠాయింపు**

**- సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు**

**షాద్‌నగర్, జనవరి 4, (ప్రభాతవార్త) :** పట్టణంలోని పరిగిరోడ్డులో ఉన్న ఏబీవీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గత మూడు రోజులుగా ఓ మహిళ చికిత్స పొందుతూ గురువారం ఉదయం ఆకస్మాత్తుగా చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో బంధువులు ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే తమ తల్లి చనిపోయిందని ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. మృతురాలు కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మాణెమ్మ(55) మూడు రోజుల క్రితం జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతూ అదే గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ దగ్గర చూపించినుకున్న తగ్గకపోవడంతో ఆ వైద్యుని సూచన మేరకు పట్టణంలోని ఏబీవీ ఆసుపత్రికి వచ్చారు. అనంతరం ఆమెకు గత మూడు రోజులుగా వైద్యం అందిస్తున్నా డాక్టర్లు గురువారం మాణెమ్మ పరిస్థితి విషమించిందని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించాలని సూచించారని బాధిత కుటుంబా సభ్యులు పేర్కొన్నారు. అనంతరం మాణెమ్మ దగ్గరకు వెళ్లి చూడగా అప్పటికే చనిపోయిందని, దాంతో చనిపోయిన తరువాతనే తమకు మృతదేహాన్ని అప్పజెపుతున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మా అమ్మకు ట్రిట్‌మెంట్ చేయాలని వేలాది రూపాయలు తీసుకోని తీరా ఉత్త మృతదేహాన్ని చేతిలో పెట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాణెమ్మ చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధిత కుటుంబానికి సరియైన న్యాయం చేయాలని వారు ఆందోళనకు దీగారు. అనంతరం కొంత మంది మధ్యవర్తులు ఆసుపత్రి వర్గీయులతో రాజీ కూదిర్చే ప్రయత్నం చేసిన సాయంత్రం 7 గంటల వరకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది. దాంతో బాధితులు ఆసుపత్రి వద్ద తీవ్ర ఆందోళనకు దిగి ఆసుపత్రిలోకి ఎవరీని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న సీఐ ప్రతాప్‌లింగం పోలీస్ సిబ్బందితో ఆసుపత్రి వద్దకు చేరుకొని అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకుంటున్నారు. అనంతరం బాధిత కుటంబ సభ్యులతో, ఆసుపత్రి వర్గీయులతో చర్చిస్తున్నారు.

## రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్ టీమ్‌ల పనితీరుపై సమీక్ష



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి, వైద్యులు డాక్టర్ ఎస్‌డి రామ్‌కుమార్,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త**

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్‌బిఎస్‌కె) టీమ్‌ల పనితీరుపై మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్ టీమ్‌ల పనితీరుపై సమీక్ష సమావేశం జరిగింది. దీనిలో ఆయనతో పాటు కూకట్‌పల్లి జోన్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్‌డి రామ్‌కుమార్, ఇమ్మునైజేషన్ అధికారి, పలువురు జిల్లా వైద్యులు డాక్టర్ సరస్వతి పలువురు వైద్యులు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సాదారణ ఆరోగ్య తనిఖీలు, అవసరమైన జోక్యాలను నిర్వహించటానికి అధికారులు ముందస్తు జోక్య సేవలకు ఆదేశాలు అందించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఆర్‌బిఎస్‌కె కార్యక్రమంలో సాధించిన పురోగతి గురించి నివేధికలను ధృవీకరించారు. క్రమబద్ధమైన, యువజనాబా శ్రేయస్సు కోసం పిల్లలకు అందించే ఆరోగ్య సంరక్షణ సేవల యొక్క మొత్తం ప్రభావాన్ని మెరుగుపర్చటానికి శుద్ధి చేసి వ్యూహాలపై అంశాలపై చర్చించారు. ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించటం లోపాలు, వైకల్యాలు, వ్యాధులు, అభివృద్ధిలో జాప్యాలతో సహా వివిధ ఆరోగ్యసమస్యలపై ముందుగానే గుర్తించటానికి పిల్లలకు రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు, పలు అంశాలపై చర్చించారు.

## రైస్‌మిల్ వ్యాపారి ఆస్తుల జప్తు

**నర్సాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన రైస్‌మిల్ వ్యాపారి ఫైడి శ్రీధర్‌గుప్త ఆస్తులను గురువారం రెవెన్యు అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జప్తు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను తహసీల్దార్ కమలాద్రి విలేకరులకు వివరించారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రైస్‌మిల్ వ్యాపారి ఫైడి శ్రీధర్‌గుప్త సివిల్‌సప్లయ్‌కి బకాయిపడిన రూ.47,17,36,860 బకాయిలను ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో పలుమార్లు నోటీసులు జారీచేసినా ఆయన స్పందించ లేదన్నారు. ఈ మేరకు అతనిపై ఉన్నాతాధికారులు ఆర్ఆర్ యాక్టు కింద కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఆర్ఆర్ యాక్టులో భాగంగా శ్రీధర్‌గుప్తకు చెందిన స్థిర,చర ఆస్తులను రికవరీ చేయాలని ప్రభుత్వ ఉన్నాతాధికారులు ఆదేశించడం జరిగిందన్నారు. ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం పోలీసుల సహకారంతో సిబ్బందితో కలిసి శ్రీధర్ గుప్త ఇంటికెళ్లి రెండు కార్లు, టివితో పాటు రెండు ఏసీలను స్వాధీనపరచుకొని జప్తు చేసినట్లు ఆయన తెలిపారు. జప్తుచేసినవాటిని పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. కాగా మిగతా ఆస్తులను ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసకుంటామని తహసీల్దార్ కమలాద్రి తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మించాలంటూ ప్రజల నిరసన

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** పది సంవత్సరాల నుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోగల ప్రధాన రోడ్డులో సిసి రోడ్డు నిర్మించాలని ప్రజలు గురువారం రోడ్డుపై అడ్డంగా రాళ్లను పేర్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుండి జగదేవ్‌పూర్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రోడ్డు ఉండగా స్థానిక ప్రజా ప్రతినిధి పట్టించుకోవడంలేదన్నారు. గతంలో రెండు పర్యాయాలు మున్సిపల్ కమిషనర్ వచ్చి చూసి వెళ్లారు కానీ రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టలేదు. సిసి రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందన్నారు. ప్రతి ఆదివారం ఈరోడ్డులోనే సంత జరుగుతుందని, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తయినప్పటికీ సిసి రోడ్డు ఎందుకు వేయడంలేదని వార్డు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వార్డులోని పలు వీధుల్లో సిసి రోడ్డు వేస్తున్నప్పటికీ వీధిలో ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని కోరారు.

## సిఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**కొమురవెల్లి, జనవరి 4, ప్రభాతవార్త:**

సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం హైదారాబాద్‌లోని సచివా లయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినం దనలు తెలుపడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా జనగామ నియోజకవర్గ అభి వృద్ధికి కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచిం చారు. అనంతరం డిప్యూటీ సిఎం, రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి అభినం దనలు తెలిపారు.

## యాదాద్రి వరకు మెట్రోరైలు పొడిగించాలి: ఎంపిపి

**సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ**

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్ మీదుగా యాదాద్రి వరకు మెట్రోరైలును పొడగించాలని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆయన ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్ మీదుగా యాదాద్రి వరకు మెట్రోరైలును పొడగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాసినట్లు తెలిపారు. హైదరాబాద్ ఈస్ట్‌గా పిలవబడే ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదీగూడ, చెంగిచర్ల, చర్లపల్లి, నారపల్లి, పోచారం, ఘట్‌కేసర్ ప్రాంతాలు ఐటీ హబ్‌గా ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో దాదాపు 25 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు ఉద్యోగ, ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి లక్షలాది మంది ఇక్కడ స్థిరపడ్డారని పేర్కొన్నారు. దీంతో ఉప్పల్ నుంచి ఔటర్‌రింగ్‌రోడ్డు దాటి ఘట్‌కేసర్ వరకు రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉప్పల్ నుంచి నారపల్లి వరకు జాతీయ రహదారుల అథారిటీ చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు, సిపిఆర్ఐ నుంచి అన్నోజీగూడ వరకు హైదరాబాద్-భూపాలపట్నం (163) జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈరహదారిలో ప్రతినిత్యం ఏదోఒక చోట వాహన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప్పల్ నుంచి యాదాద్రి వరకు మెట్రో రైలు మార్గాన్ని పొడగించి ట్రాఫిక్ రద్దీని నివారించడంతో పాటు హైదరాబాద్ ఈస్ట్ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరమెంతైనా ఉందని పలువురు కోరుతున్నారని ఎంపిపి వైఎస్ఆర్ తెలిపారు.

## ఇరుముడిపూజ..శబరిమలైకు స్వాముల పయనం



చౌదరిగూడ నుంచి శబరిమలైకు వెళ్తున్న అయ్యప్పస్వాములు (ఇరుముడి పూజలో పాల్గొన్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్)

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో గురువారం అయ్య ప్పసా ్వములు ఇరుముడి పుచ్చుకొని శబరిమలైకు తరలివెళ్లారు. వెంకటాద్రిటౌన్‌షిప్‌కాలనీలోని శ్రీకోదండరామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో అర్చకులు రాంబాబు గురుస్వామి ఆధ్వర్యంలో 40 మంది స్వాములు ఇరుముడి పుచ్చుకున్నారు. చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ విచ్చేసి ఇరుమిడి పూజలో పాల్గొని అయ్యప్పస్వాములకు వీడ్కోలు పలికారు. అయ్యప్పశరణుఘోష మధ్య స్వాములు ప్రత్యేక పూజలు జరిపి శబరిమలై యాత్రకు బయలుదేరగా స్వాముల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకొని స్వాములను కొలుస్తూ ప్రత్యేక బస్సులో వారిని అయ్యప్ప స్వామి దర్శనం కోసం పంపించారు.

## ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను చేరవేసేందుకు ప్రజా పాలన : ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమమే ప్రజా పాలన కార్యక్రమమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందాలంటే గత ప్రభుత్వంలో ఎంతో మంది దళారులు అందినకాడికి దండుకునేవారని అలాంటి దోపిడి, దళారి వ్యవస్థను రూపుమాపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా ప్రజలు దరఖాస్తు చేసుకునేలా చేపట్టిన కార్యక్రమం ప్రజా పాలన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వంద రోజు ల్లోనే హామీ ఇచ్చిన మేరకు అరు గ్యారెంటీలను అమలు చేసి తీరతామన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా గ్రామస్తులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుగా అర్టీసి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తానని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే సత్యనారాయణకు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు చెట్టి లావణ్య,ఎలుక లత, ఎర్రోళ్ల శా ్యమ్, విష్ణు, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామో దర్, అరుణ్‌కుమార్, బోయినిపల్లి చందర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్,రవి, వెంకటేశ్వర రావు, నాగరాజు, రాజు, ప్రవీణ్, పోచయ్య, చెన్నారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన : ఎంపిడివో

**చిన్నశంకరంపేట,జనవరి 3,ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. గురువా రం మండల పరిధిలోని గవ్వలపల్లి తండా, కొండాపూర్, ధర్పల్లి, కొర్విపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలకు 394, ఇతర సమస్యలపై 140 ఆర్జిలు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 4 ప్రభాతవార్త:** గురుకులాల్లో 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6వ తేదీతో ముగుస్తుందని మెదక్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ పి. వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. జనవరి 6 లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 11న నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

**జగదేవ్‌పూర్, జనవరి 4 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో గురువారం శ్రీరామ కోటేశ్వరాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయోధ్య రాముని అక్షింతలను రామ భక్తులు భజన చేస్తూ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాచర్ల నరేష్ మాట్లాడుతూ అయోధ్య రాముని అక్షింతలను ప్రతి ఒక్కరూ ఇంట్లో భద్రపర్చుకొని 22వ తేదీన అయోధ్య రాముని మందిరం ప్రారంభం ఉన్నందున పూజిత అక్షింతలను ఎవరి ఇంటి వద్ద వారు పూజలు నిర్వహించి వేడుకలకు ఆ అక్షింతలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కోటేశ్వరాలయ కమిటీ అధ్యక్షుడు న్యాలమడుగు బాలకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హనుమంతరెడ్డి, సభ్యులు దేశాయ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బరిగె సావిత్రి నర్సింలు, బిక్షపతి, ఐలయ్య, కదుర్ల ఆంజనేయులు, అనిల్, శ్రీను, చిలుముల కృష్ణ, భూమల్ల రాజు, ఎల్లం, కొండయ్య, బండారు నర్సింలు, మల్లేశం, చంద్రమౌళి, తీగుళ్ళ యాదయ్య, కె.శ్రీనుగౌడ్, బరిగె సాయికుమార్, జనార్ధన్‌రెడ్డి, కూతురు సంతోష్‌రెడ్డి, మహిపాల్, పర్శరాములు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.